ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-06-2025 శుక్రవారం

విమాన ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ



## నేడు అహ్మదాబాదు కు ప్రధాని మోదీ



**అహ్మదాబాద్‌లో** జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేడు అహ్మదాబాదు కు వెళ్లనున్నారు. ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శించేందుకు ఆయన అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి వెళ్లనున్నారు. బాధితులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ప్రమాద స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించనున్న ప్రధాని ఆసుపత్రి సందర్శన అనంతరం, విమానం కూలిన ఘటనా స్థలాన్ని ప్రధాని మోదీ పరిశీలించనున్నారు. భద్రతా అధికారులు ఇప్పటికే ప్రధాని పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవడానికి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎలా సహాయం చేయాలో అవగాహన పొందేందుకు ఆయన ఈ పర్యటన చేస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. ప్రధాని వెంట కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ పర్యటనలో ప్రధాని మోదీకి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ లు కూడా ఉండనున్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో సమన్వయం చేయడంతో సహాయక చర్యలకు వేగం వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఘటనా ప్రాంతం మరియు ఆసుపత్రి వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

## తిరుమలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం - టీటీడీ



తిరుమలలో భక్తుల సౌకర్యార్థం టీటీడీ మరో వినూత్న సేవను ప్రారంభించింది. మహిళల కోసం తిరుమలలో అన్ని ప్రాంతాలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తిజు ధర్మారావు శ్యామలరావు ప్రకటించారు. ఈ సేవను అమలు చేయడానికి ఆర్టీసీ ముందుకొచ్చిందని తెలిపారు. మహిళలు తిరుమలలో సులభంగా ప్రయాణించేందుకు, భక్తి యాత్ర మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 150 బస్సులతో తొలి దశ ప్రారంభం ఈ ఉచిత బస్సు సర్వీసు తొలి దశలో 150 బస్సులను రంగంలోకి దించనున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. తిరుమల గిరులపై వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణంలో మహిళలకు భద్రత, సౌకర్యం కల్పించాలన్నదే ఈ పథక ప్రయోజనం. భక్తుల కోసం అనేక సేవలను అందిస్తున్న టీటీడీ, ఇప్పుడు మహిళలకు ప్రత్యేకంగా ఉచిత బస్సు సేవలను అందించడంతో ఇది ప్రజల్లో మంచి స్పందనను పొందనుంది. అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులను తరువాతి దశల్లో అందుబాటులోకి తేవాలని టీటీడీ భావిస్తోంది. అన్యమత ఉద్యోగులకు జుళిళీ ఆఫర్ ఇక మరోవైపు, టీటీడీలో పనిచేస్తున్న 21 మంది అన్యమత ఉద్యోగులకు వాలంటరీ రిటైర్మెంట్ ఎంపికను ఇచ్చినట్లు నివీ తెలిపారు. వారు ఉద్యోగం నుంచి స్వచ్ఛందంగా తప్పుకోకపోతే, కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు శ్యామలరావు స్పష్టం చేశారు. తిరుమల దేవస్థానానికి హిందూ అనుసరించే ఉద్యోగులే అవసరమన్న విధానంతో టీటీడీ ముందుకెళ్తోంది.

## విమాన ప్రమాదంలో 265 మంది మృతి - ఎయిర్ ఇండియా ప్రకటన




అహ్మదాబాద్ విమానాశ్రయంలో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దేశాన్ని కలచివేసింది. టేకాఫ్ సమయంలో సాంకేతిక లోపం వల్ల విమానం కుప్పకూలిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు వెల్లడించగా, ఒక్కరే ప్రాణాలతో బయటపడినట్లు తెలిపారు. ఈ దుర్ఘటనలో 241 మంది ఘటనా స్థలంలోనే మృతిచెందగా, విమానం మెడికల్ స్టూడెంట్స్ హాస్టల్ పై కూలడం తో అక్కడ కూడా 24 మంది వరకు మరణించారు. బాధితుల వివరాలు మృతుల్లో 169 మంది భారతీయులు, 52 మంది బ్రిటిష్ పౌరులు, 7 మంది పోర్చుగీస్, కొంతమంది కెనడియన్లు ఉన్నారు. విమాన సిబ్బందిలో 12 మంది కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. గర్భం దాల్చిన తల్లులు, చిన్నపిల్లలు, వ్యాపార ప్రయాణికులు, విద్యార్థులు – ఇలా అన్ని వర్గాలవారు ఈ విమానంలో ఉన్నారు. ముఖ్యంగా 24 మంది మెడికల్ విద్యార్థుల మరణం ప్రతి ఒక్కరినీ తీవ్రంగా కలిచివేస్తోంది. విమానంలో ప్రాణాలతో బయటపడ్డ ఏకైక వ్యక్తి భారత సంతతికి చెందిన బ్రిటిష్ పౌరుడిగా గుర్తించారు. ప్రభుత్వ స్పందన ప్రమాదంపై ప్రధాని సహా పలువురు నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ, ఎయిర్ ఇండియా మరియు ఇతర అత్యవసర బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మృతుల కుటుంబాలకు మానసిక, ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ విమాన ప్రమాదానికి గల అసలు కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. అత్యాధునిక స్థాయిలో బ్లాక్‌బాక్స్ విశ్లేషణ ద్వారా పూర్తి వివరాలు త్వరలో వెలుగు చూడనున్నాయి.

## నేడు సీఎం చంద్రబాబు వైజాగ్ పర్యటన రద్దు



**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఈరోజు (జూన్ 12) విశాఖపట్నం పర్యటనను రద్దు చేసుకున్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన ఈ నిర్ణయానికి కారణమైంది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కి బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ విషాదకర ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. అధికారిక ప్రకటన ఈ సంఘటన నేపథ్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. తీవ్ర విషాదంలో ఉన్న సమయంలో ప్రజలకు ఉండాలన్న భావనతో ఆయన తన అధి.కారిక పర్య టననువాయిదా వేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆయన కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. విశాఖ పట్నం పర్యటనలో ప్రజలతో ముఖాముఖి సమావేశం కూడా ఏర్పాటైంది. కానీ ఈ ప్రమాద ఘటన వేశారు. పాల్గొనాల్సి అయితే, ముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం, ముఖ్య మంత్రి ఈరోజు విశాఖలో పర్యటించాల్సి ఉంది. అక్కడ ఏర్పాటు చేసినన్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ రీజనల్ వర్క్ షాప్‌ఖిలో ఆయన పాల్గొనాల్సి ఉంది. దీంతో పాటు, కూటమి ప్రభుత్వం సుపరి పాలనలో తొలి అడుగు పేరిట నిర్వహించ తల పెట్టిన కార్య క్రమాన్ని కూడా రద్దు చేశారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్ : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా :** విద్యార్థులు పాఠశాల దశనుండే క్రమశిక్షణతో విద్య నభ్యసించి ఉన్నతంగా ఎదగాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్కయం జాల్ మున్సి పాలిటీ ఇంజా పూర్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,దుస్తులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ఇబ్రహీంపట్నం నియో జకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాఠ్య పుస్తములు యూనిఫామ్ అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నతనం నుండి క్రమ శిక్షణతో, శ్రద్ధతో చదువు కోవాలని, అదేవిధంగా చదువుతో పాటు ఆటలలో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల లో చేరే విధంగా ప్రోత్సహించాలి తుర్కయం జాల మున్సిపాలిటీలో పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల లో చేరే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. నేడు విద్యా వైద్యం ఖర్చులు పెరిగి మధ్య తరగతి ప్రజలు చాలా ఇబ్బం దులు పడుతున్నారని ప్రభుత్వం పాఠశాలలో ఎటు వంటి ఫీజులు సమస్యలు లేకుండా ఉత్తీర్ణత కలిగిన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని కావున పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధమేనని తెలిపారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్ పర్సన్ గుండ్ల పల్లి హరిత ధనరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క వంశీధర్‌రెడ్డి, ఎండి గౌస్ పాషా, ప్రధానోపాధ్యాయులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మాదకద్రవ్యాలను అంతమొందించాలి : డిజిపి జితేందర్



హైదరాబాద్ : డ్రగ్స్ నివారించేందుకు వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఏజన్సీలు, యాంటీ నార్కోటిక్ టీమ్స్ నడుమ సమన్వయ సహకారాలు, నిఘాతో సాధ్యమవు తుందని రుజువు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మాదకద్రవ్యాల అక్రమరవాణాను ఎదుర్కొవడం పై హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్ లా ఎన్ఫోర్స్ మెంట్ ఏజన్సీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్, గోవా, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహా రాష్ట్రాలతో సహ కేంద్ర, రాష్ట్రాధికారులు, ఏజన్సీ ప్రతినిధులు హాజరయ్యారు. డ్రగ్స్ నివారణపై వ్యూహాలు, ప్రణాళికలపై డీజీపీ జితేందర్ వివరించారు. మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా విచ్చలవిడిగా సాగుతుండడంతో ప్రాంతీయ పరిస్థితులపై దృష్టి సారించాలన్నారు. నేరస్తుల విచారణ అదేవిధంగా రాష్ట్ర సరిహద్దులను నిఘాను మరింతంగా పెంచడంతో పాటు మన ఏజన్సీల సమన్వయాన్ని మెరుగు పర్చాలని పేర్కొన్నారు.నేరస్థులు, పరారీలో ఉన్న నిందితుల కూడా సంబందించిన సమాచారాలను తెలుసు కోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నిఘా భాగస్వామ్యంతో టెక్నాలజీని అందిపుచ్చు కోవాలని వివరించారు. మాదకద్రవ్యాల చట్ట అమలు, స్పష్టమైన పురోగతి, అంతర్రాష్ట్ర నెట్వర్క్ల. నిర్వీర్యం చేయడంతో నేరస్తుల విచారణల దోహద పడుతాయని వెల్లడించారు. రాష్ట్రా మధ్య కార్యాచరణ ఐక్యత, పరస్పర సహకారా కొనసాగించాలి. డ్రగ్స్ నివారణకు అధికారులు సైతం నిరంతం పాలుపంచుకోవాలని అన్నారు. నార్కోటిక్ బ్యూ డైరెక్టర్ సందీప్ శాండిల్య, డీఐజీ అభిషేక్ మహంతితో పాటు ఆయా రాష్ట్రాల ఐపీఎస్ లు వర్షశర్మ, విమలాధిత్య, శారదరా నాగేష్ బాబు, మైలవగనం, తదితరులు పాల్గొన్నారు.

## దేవుడి భూములపై కన్నేస్తే పిడి కొరడా



**హైదరాబాద్ :** రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేసేవారిపై పీడీ యాక్టులు పెడతామని, అసలు దేవాదాయ శాఖకు చెందిన భూములు కబ్జా కాకుండా చూస్తామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దేవుడి భూములు పరిరక్షించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి దేవుడి భూములు కాపాడు తున్నట్టు తెలిపారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయ శాఖభూమి అన్యా క్రాంతం అవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.33 ఎకరాలు, సర్వే నెంబరు 33/9లో 13 ఎకరాలు, సర్వే నెంబరు 33/10 లో 6.33 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్టుక్కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్, రామయ్య చౌదరి తదితరుల ద్వారా.. సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారన్నారు. అప్పటి నుంచి ఈ భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ భూమిని కాపాడుతూ వచ్చాయని అయితే, ఈ భూములను కబ్జా చేసేందుకు కొంతమంది పని చేస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందే ఎవరైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి సురేఖ హెచ్చరించారు.భూములన్నీ దేవాదాయ శాఖకు చెందిన భూములు కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పెడుతామని హెచ్చరించారు.

## విమాన ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ



గుజరాత్ అహ్మదాబాద్ లో ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన ప్రదేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు.విమానం కూలిన ప్రదేశానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురువారం మధ్యాహ్నం, అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే మేఘనీనగర్ ప్రాంతంలో కూలిపోయిన విషయం విదితమే. పలువురు ప్రముఖుల పరామర్శ.. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి వెళ్లారు మోదీ. విమాన ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అయితే ప్రధాని వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు.సహాయక కేంద్రాల ఏర్పాటు – ఎయిరిండియా చర్యలు ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుల కుటుంబాల కోసం ఎయిరిండియా ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రకటించింది. అహ్మదాబాద్, ముంబయి, దిల్లీ, గాట్విక్ విమానాశ్రయాలలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. మృతుల కుటుంబ సభ్యులు సభ్యుల అహ్మదాబాద్ కు సకాలంలో చేరుకోవడానికి కేంద్రాల సహాయాన్ని తీసుకోవచ్చని చెప్పింది. సహాయం కోసం భారత్‌లో ఉన్న వారు: 1800 5691 444, బయట దేశాల ఉన్నవారు : +91 8062779200 హాట్‌లైన్ నంబర్లను సంప్రదించాలని కోరింది. ఎయిరిండియా ఎండీ, సీఈఓ పర్యటన ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి శుక్రవారం ఉదయం వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలానికి ఫోరెనిక్స్ బృందాలు చేరుకున్నాయి.హాట్‌లైన్ నంబర్లను సంప్రదించాలని కోరింది. ఎయిరిండియా ఎండీ, సీఈఓ పర్యటన ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి శుక్రవారం ఉదయం వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలానికి ఫోరెనిక్స్ బృందాలు చేరుకున్నాయి.పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలానికి ఫోరెనిక్స్ బృందాలు చేరుకున్నాయి.



# తెలంగాణలో భారీగా ఐఏఎస్ ఉద్యోగుల బదిలీ




**తెలంగాణలో** ఐఏఎస్ అధికారుల బదిలీలు - 36 మందికి పోస్టింగ్ మార్పులు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అనేక కీలక శాఖలకు సంబంధించి ఐఏఎస్ అధికారుల బదిలీకి వెళ్లింది. తాజాగా 36 మంది అధి కారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార రామ కృష్ణరావు గురువారం రాత్రి ఈ బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. కొత్త బాధ్యతలతో పాటు కొన్ని కీలక శాఖలకు అదనపు బాధ్యతలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇది రాష్ట్ర పరిపాలన వ్యవస్థలో సజావుగా నిర్వహణకు దోహదం చేసేలా ఉంది. ముఖ్య కార్యదర్శుల మార్పులు - కీలక శాఖల పునర్వ్య వస్థీకరణ ఈ బదిలీలలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించగా, గనుల శాఖకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ శాఖకు ముఖ్య కార్యదర్శిగా లోకేశ్ కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసి, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాశ్ బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్ నియమితులయ్యారు. కలెక్టర్లు, డైరెక్టర్ల నియామకాలు - కీలక జిల్లాలకు కొత్త నేతృత్వం కలెక్టర్‌గా హరిచందన దాసరి బాధ్యతలు చేపట్టగా, నిజామాబాద్ కలెక్టర్‌గా టీ.వినయ్ కృష్ణారెడ్డి, సిద్దిపేట కలెక్టర్‌గా కే.హైమావతి, సంగారెడ్డి కలెక్టర్‌గా పీ.ప్రావీణ్య, మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి, ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి, హనుమ కొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్ నియ మితులయ్యారు. పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా ముజామిల్ ఖాన్ బాధ్యతలు స్వీకరించారు. ఇతర శాఖలలో కీలక నియామకాలు తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఎండీగా జే.శంకరయ్య, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్ గాంధీ హనుమంతు, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా నవీన్ నికోలస్, సమాచార శాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కిల్లు శివ కుమార్ నాయుడు, గృహ నిర్మాణ శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా వీపీ గౌతమ్, మత్స్య శాఖ డైరెక్టర్‌గా కే. నిఖిల, పర్యాటకశాఖ ఎండీగా వల్లూరి క్రాంతి, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవోగా పీ. ఉదయ్ కుమార్, టీజీపీఎస్సీ కార్యదర్శిగా ప్రియాంక ఆల, ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వం రెడ్డి నియ మితులయ్యారు. పరి పాలనా దృక్కోణంలో కీలక చర్యగా బదిలీలు ఈ బదిలీలు రాష్ట్ర పరిపాలనలో సమతుల్యతను తీసు కురావడంతో పాటు, కొత్త దిశగా పాలనను ముందుకు తీసుకెళ్లేలా ఉన్నాయని విశ్లేషకులు అభి ప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కొత్తగా బాధ్య తలు స్వీకరిస్తున్న అధికారుల నైపుణ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చర్యలు తీసు కున్నట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్లను ప్రాము ఖ్యంగా ఎంపిక చేయడం ద్వారా ప్రజలతో పరిపాలన యంత్రాంగానికి దగ్గర సంబంధం ఏర్పడే అవకాశం ఉంది.

# విజయ్ రూపానీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన పవన్



గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, భాజపా సీనియర్ నాయకుడు విజయ్ రూపానీ(68) నిన్న అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందడం దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. ఈ దుర్ఘటన పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయ్ రూపానీ ఆకస్మిక మరణం పట్ల ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. రూపానీ కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గుజరాత్ రాష్ట్రానికి, భారత రాజకీయ రంగానికి విజయ్ రూపానీ చేసిన సేవలను పవన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు జనసేనాని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ప్రగాఢ సానుభూతి అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ఇతర ప్రయాణీకులతో పాటు గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా చనిపోవడం విషాదాకరం. ఆయన మృతికి నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ విషాదకరమైన సమయంలో ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, బీజేపీ కార్యకర్తలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని పవన్ ట్వీట్ చేశారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మేఘాని నగర్ సమీపంలోని నివాస ప్రాంతంలో కుప్పకూలింది. ప్రచార కార్యక్రమాల్లో ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాలను, ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. విజయ్ రూపానీ తన భార్య, కుమార్తెను కలిసేందుకు లండన్ వెళ్తుండగా ఈ విషాదం జరిగింది. వాస్తవానికి, బీజేపీ పంజాబ్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నందున, అలాగే ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాల్సి రావడంతో ఆయన లండన్ ప్రయాణాన్ని గతంలో వాయిదా వేసుకున్నారు, ఆయన 2016 ఆగస్టు నుంచి 2021 సెప్టెంబర్ వరకు గుజరాత్ 16వ ముఖ్యమంత్రిగా సేవలందించారు. విమాన ప్రమాదంలో మరణించిన రెండో గుజరాత్ ముఖ్యమంత్రిగా రూపానీ నిలిచారు. గతంలో 1965లో మెహతా కూడా విమాన ప్రమాదంలోనే కన్నుమూశారు.

# మరికాసేపట్లో సీపీగెట్ నోటిఫికేషన్ విడుదల




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఈడీ, ఎంపీఈడీ వంటి ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీజీసీపీజీఈటీ 2025 ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్‌ను మధ్యాహ్నం 3.30 గంటలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. టీజీసీపీజీఈటీ 2025 కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి ఒక అధికార ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో ఆయన పేర్కొన్న ప్రకారం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ కుమార్ మొలుగ రామ్ ఈ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు, వీరనారి చాకలి ఐలమ్మ, జేఎన్టీయూ హెచ్ యు వంటి యూనివర్సిటీలు మరియు వాటికి అనుబంధంగా ఉన్న కాలేజీల్లో అడ్మిషన్లు చేపట్టనున్నారు. ఈప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులకు మాస్టర్స్ స్థాయి విద్య నభ్యసించేందుకు అవకాశాలు కలుగనున్నాయి. ముఖ్యంగా ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల ద్వారా విద్యార్థులు ఒకేసారి డిగ్రీతో పాటు పీజీ కోర్సులు పూర్తి చేయగలుగుతారు. డిగ్రీ కోర్సులకు దోస్త్ ద్వారా సీట్లకేటాయింపు ప్రక్రియ వేగవంతం తెలంగాణలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ - తెలంగాణ (దోస్త్) ద్వారా 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే మొదటి విడత కౌన్సెలింగ్ ముగిసి 60,428 మందికి సీట్లు కేటాయించగా, 41,285 మంది విద్యార్థులు తగిన కాలేజీల్లో చేరారు. మిగిలిన విద్యార్థుల్లో చాలామంది మెరుగైన కళాశాల లేదా కోర్సు కోసం మళ్లీ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. దాదాపు 13,000 మందికి పైగా విద్యార్థులు మరోసారి తమ ఎంపికలను మార్చు కునేందుకు ప్రయత్నించారు. రెండో విడత కౌన్సెలింగ్‌కు మొత్తం 33,409 మంది విద్యార్థులు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ఈ దశలో సీట్లు కేటాయింపు ఫలితాలను మధ్యాహ్నం 3.30 గంటలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఏపీఎస్సీ అటవిశాఖ పోస్టులకు నోటిఫికేషన్ త్వరలో విడుదల ఆంధ్ర ప్రదేశ్‌లో అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం త్వరలోనే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణతో ప్రారంభమవుతుంది. అనంతరం ఆఫ్‌లైన్ పద్ధతిలో స్క్రీనింగ్‌పరీక్ష నిర్వహించనున్నారు. నోటిఫికేషన్‌కు ఆఫ్‌లైన్ పద్ధతిలో స్క్రీనింగ్‌పరీక్ష నిర్వహించనున్నారు. నోటిఫికేషన్‌కు సంబంధించి నూతన సిలబస్‌ను ఇప్పటికే ఏపీపీఎస్సీ అధికారికవెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు కార్యదర్శి రాజబాబు వెల్లడించారు. అటవీ శాఖలో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ఇది మంచి అవకాశం.

# దంచి కొడుతున్న వర్షాలు మరో 4 రోజులు ఇదే పరిస్థితి



వెస్ట్ సెంట్రల్ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోయే నాలుగు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, సముద్రంపైకి వేటకు వెళ్లొద్దని సూచించింది. ఉత్తరకోస్తాంధ్రకు ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా మీదుగా సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. దీని నుంచి ఛత్తీస్‌గఢ్, మరాఠ్వాడ, ఇంటీరియర్ కర్ణాటక వరకు ద్రోణి కొనసాగుతుంది. వీటి ప్రభావంతో రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలో ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేటి వర్ష సూచన (జూన్ 13):

నేడు (జూన్ 13) పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపటి వర్ష సూచన (జూన్ 14): శనివారం (జూన్ 14) అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో వాతావరణం: ఈ రోజు తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. శుక్రవారం (జూన్ 13) తెలంగాణలోని నల్లగొండలో గరిష్టంగా 37 డిగ్రీలు, మహబూబ్ నగర్లో కనిష్టంగా 27.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

## కారు లక్కీ నంబర్ 1206 .. జూన్ 12 విజయ్ రూపానీ దుర్మరణం




అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రాణాలు కోల్పోయారు. 1206 అనే సంఖ్యను అదృష్ట నంబర్‌గా భావించిన విజయ్ రూపానీ, అదే సంఖ్య వచ్చే రోజున, జూన్ 12న జరిగిన ఈ దుర్ఘటనతో చనిపోయారు. ఆయన ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, అనుచరులు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. లక్కీ నెంబర్ విజయ్ రూపానికి సంబంధించిన అన్ని వాహనాల నంబర్ కూడా 12/06 అని ఉంటుంది. కానీ అదే నంబర్ వచ్చే రోజున ఆయన చనిపోయారు. నిన్న జూన్ 12. అంటే.. 1206 వస్తుంది. దీంతో మాజీ సీఎం అదృష్ట సంఖ్య.. దురదృష్టంగా మారిందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ఉన్నారన్న వార్త ఆయన కుటుంబ సభ్యులను కలిచివేస్తోంది. ఆగస్ట్ 22,1956లో అప్పటి బర్మా రాజధాని రంగూన్‌లో జన్మించారు విజయ్ రూపానీ. అయితే బర్మాలో రాజకీయ సంక్షోభం కారణంగా ఆయన కుటుంబం 1960లో భారత్‌కు వలస వచ్చింది. గుజరాత్ లోని రాజ్‌కోట్‌లో స్థిరపడింది. ఎమర్జెన్సీ సమయంలో 11 నెలల పాటు జైల్లో ఉన్నారు. 1987లో రాజ్‌కోట్‌లో కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 1996 1997 మధ్య రాజ్‌కోట్ మేయర్‌గా పనిచేశారు. 2006 నుంచి 2012 వరకు రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. మోర్చాలో కీలక నేత 2014లో తొలిసారి రాజ్‌కోట్ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన ఆనందీబెన్ పటేల్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు మంత్రిగా పనిచేశారు. 2016లో గుజరాత్ బీజేపీ అధ్యక్ష పదవిని చేపట్టారు. 2016లో సీఎం పగ్గాలు చేపట్టారు విజయ్ రూపానీ. 2021 వరకు ఆయన సీఎం పదవిలో ఉన్నారు. 2021లో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో భూపేంద్ర పటేల్ సీఎం పదవిని చేపట్టారు.

# ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు నూతన నిబంధన

**సచివాలయాల్లో ఉద్యోగులు;**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర** ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. 2025 మే 31 నాటికి ఒకే సచివాలయంలో ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులకు బదిలీ తప్పనిసరిగా చేసినట్టు ప్రకటించింది. అలాగే సొంత మండలంలో పోస్టింగ్ ఇవ్వకూడదని, బదిలీ అయిన ఉద్యోగుల వివరాలను జులై 10లోగా హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. ఒకవేళ బదిలీల తర్వాత కూడా సచివాలయాల్లో ఉద్యోగులు ఎక్కువగా ఉంటే, వారిని ప్రస్తుతం ఉన్నచోటే కొనసాగిస్తారు. దీనికి సంబంధించిన పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగించింది. ఈ ప్రక్రియను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం కలెక్టర్లకు సూచించింది. కారుణ్య నియామకాల కొన్ని ప్రత్యేక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. అంధులు, మానసిక వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులు, 40 శాతానికి పైగా అంగవైకల్యం ఉన్నవారు, క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి చేయించుకున్నవారు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. వీరితో పాటుగా కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారికి కూడా ప్రాధాన్యం ఇస్తారు. ఒకవేళ భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే కనుక వారిని వీలైనంత వరకు దగ్గర ప్రాంతాలకు బదిలీ చేయాలని సూచించారు. వీరందరి బదిలీలను రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్లుగా పరిగణిస్తారు. స్థానంలోకి వేరొకరు ఈ మేరకు వారందరికి ట్రావెల్ అలవెన్స్ కూడా ఇస్తారు. ఐటీడీఏ ప్రాంతాల్లో మొదట ఖాళీలను నింపాలని, వెనుకబడిన ప్రాంతాల్లో ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. ఐటీడీఏ ప్రాంతాల నుంచి బదిలీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. బదిలీ అయిన వారి స్థానంలోకి వేరొకరు వచ్చి చేరాకే వారిని రిలీవ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల హేతు బద్ధీకరణ, బదిలీలను ఒకేసారి చేస్తోంది. ఈ బదిలీలను హేతు బద్ధీకరణకు సంబంధించిన జీవోలను అనుసరించి చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం సూచనలు చేసింది. బదిలీల ప్రక్రియ ఇప్పటికే ప్రభుత్వం జనాభా ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలను కొన్ని కేటగిరీలుగా విభజించింది. సీకేటగిరి సచి వాలయాల్లో ఆరుగురు, బీకేటగిరిలో ఏడుగురు, సీ కేటగిరిలో ఎనిమిది మంది ఉద్యోగులను ఉంచాల్సి అని నిర్ణయించింది. ఈ మేరకు బదిలీల్లో ఈ మార్గదర్శకాలను కలెక్టర్లు పాటించనున్నారు. ఒకవేళ హేతుబద్ధీకరణ, బదిలీల ప్రక్రియ తర్వాత సచివాలయాల్లో మిగిలిన ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్లపై పంపాలని నిర్ణయించారు. గత ప్రభుత్వం ఒక్కో గ్రామ, వార్డు సచివాలయంలో 8 నుంచి 12 మంది వరకు ఉద్యోగులను నియమించిన సంగతి తెలిసిందే.




# ఈఏపీసెట్ లో 15 వేలకు పైగా విద్యార్థులకు ప్రకటించని ర్యాంకులు



ఆంధ్రప్రదేశ్‌లో ఈఏపీసెట్2025 ఫలితాలు విడుదలైనప్పటికీ, అనూహ్యంగా దాదాపు 15 వేలమందికి పైగా విద్యార్థులకు ర్యాంకులు కేటాయించకపోవడం గమనార్హం. ఈ విషయం విద్యార్థుల్లో, వారి తల్లిదండ్రుల్లో కలకలం రేపుతోంది. అయితే అధికారికంగా ఉన్నత విద్యామండలి మరియు ఏపీ ఈఏపీసెట్ కన్వీనర్ వీవీ సుబ్బారావు కొన్ని స్పష్టమైన వివరణలు ఇచ్చారు. ఎందుకు కొన్ని ర్యాంకులు ప్రకటించలేదు?

ఇంటర్మీడియట్ మార్కులు అందుబాటులో లేకపోవడం వల్లే ర్యాంకులు కేటాయించలేదని అధికారులు తెలిపారు. దీనిపై ఎవరూ ఆందోళనకు గురికావొద్దని ఏపీ ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు భరోసా ఇచ్చారు. వారంతా 10+2లో సాధించిన మార్కులను ఏపీ ఈఏపీసెట్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. వివిధ రాష్ట్రాల అభ్యర్థులు తమ ఇంటర్ మార్కులను జూన్ 15వ తేదీలోగా అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని, వెయిటేజీ మార్కుల ఆధారంగా ర్యాంకులు కేటాయిస్తామని జూన్ 11న ఓ ప్రకటనలో తెలిపారు. ఎవరికి అప్లోడ్ అవసరం లేదు? మార్చి 2025లో ఇంటర్ పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన ఏపీ, తెలంగాణ రెగ్యులర్ విద్యార్థుల్లో ర్యాంకులు రానివారంతా తెలంగాణ రెగ్యులర్ విద్యా ఇంటర్ మార్కులను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులో ఇంటర్ హాల్‌టికెట్ నంబర్లను సరిచూసుకొని కాకినాడలోని జేఎన్‌టీయూ హెల్ప్‌లైన్ కేంద్రంలో వ్యక్తిగతంగా లేదా ఫోన్, మెయిల్ ఐడీ ద్వారా సంప్రదించాలని కోరారు. ఏం చేయాలి? ఈ విద్యార్థులు తమ ఇంటర్ మార్కులను జూన్ 15వ తేదీలోపు అధికారిక ఏపీ ఈఏపీసెట్ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలి. ఆ తరువాత వాటి వెయిటేజీ ఆధారంగా ర్యాంకులు కేటాయిస్తారు. వెబ్‌సైట్: ఆఖరి తేది: జూన్ 15, 2025 సంబంధిత హెల్ప్‌లైన్ వివరాలు: రెగ్యులర్ ఇంటర్‌విద్యార్థులు కాకుండా ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ, ఏపీఓఎస్ఎస్, ఎన్ఐఓఎస్, డిప్లమా, ఇతర బోర్డులకు చెందిన ఇంటర్ విద్యార్థులు తమ మార్కులను ఏపీ ఈఏపీసెట్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు వస్తే 08842359599, 08842342499 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# హైదరాబాద్ లో రెచ్చిపోతున్న రాజస్థాన్ దొంగలు.. జాగ్రత్త అంటున్న నిపుణులు



ప్రస్తుతం హైదరాబాద్ మహానగరం ఆన్‌లైన్ మోసాలకు కేంద్రబిందువుగా మారుతోంది. ఆధునిక టెక్నాలజీని ఆయుధంగా మార్చుకుని, అమాయకులను ఉరిలో పడేస్తున్న మోసగాళ్లు కొత్త కొత్త పద్ధతులు ఆవిష్కరిస్తున్నారు. ఆధార్ దుర్వినియోగం పేరుతో కోట్లాది రూపాయలను కొల్లగొడుతున్నారు. ఇటీవలే విశ్రాంత శాస్త్రవేత్తను రూ.1.34 కోట్లు మోసగాళ్లు దోచుకున్న సంగతి గుర్తు చేసుకోవచ్చు. విదేశాల్లో మానవ అక్రమ రవాణా పేరుతో మోసాలు విదేశాలకు అక్రమంగా తరలిస్తున్నారన్న కారణంతో, డిజిటల్ అరెస్ట్ పేరుతో ఇంట్లోనే బంధించి మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సాప్ కాల్స్ ద్వారా సుప్రీంకోర్టు న్యాయమూర్తి విచారణ చేస్తున్నట్లు చూపించి మానసికంగా బాధిస్తున్నారు. రాజస్థాన్ గ్యాంగ్ వెనుక అసలు కథ హైదరాబాద్ నగరంలోనే కాదు దేశవ్యాప్తంగా ఇలాంటి ముఠాలు ఉన్నాయి. ఈ ముఠాలు ఎక్కువగా రాజస్థాన్‌లోని భరత్‌పూర్, డీగ్, నూహ్, మెహత్ జిల్లాల్లో పలు గ్రామాలు సైబర్ మాయగాళ్లకు అడ్డాగా మారాయి. పాఠశాల స్థాయిలోనే చదువు ఆపేసిన, పదో తరగతి తప్పిన వారంతా మోసాలను ఉపాధిగా ఎంచుకుంటున్నారు. వారు సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ యాప్‌ల వినియోగం, ఇంటర్నెట్ కాల్స్, కృత్రిమ మేధ సహాయంతో మార్ఫింగ్ వీడియోలు, వాయిస్ కాల్స్‌తో ఏ విధంగా మోసం చేయాలనే అంశాలపై తర్ఫీదు పొందుతారు. డేటా కొనుగోలు, ఫ్రీ ప్లాన్డ్ కాల్స్ జాబితా ఆధారంగా రోజుకు 20 నుంచి 30 మందికి వాట్సాప్ వీడియో కాల్స్ చేసి అటువైపు నుంచి స్పందన కోసం ఎదురు చూస్తారు. ఆయా శాఖలు, అధికారుల పేర్లు ప్రయోగించి భయపెడతారు. తమ ఖాతాల్లో జమ చేసిన నగదు లావాదేవీలను పరిశీలించి తిరిగి ఇస్తామంటూ చెబుతుండటంతో వారి వలలో చిక్కి ఎంతోమంది మోసపోతున్నారు. వివిధ వెబ్ సైట్లల నుంచి ఏజెంట్ల సాయంతో వివిధ వర్గాలకు చెందిన వారి డేటా కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువగా మోసపోతున్నవారు ఎవరంటే? ఇలా రూ.కోట్లు నష్టపోయిన వారిలో న్యాయమూర్తులు, వైద్య నిపుణులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, ఉన్నత విద్యావంతులే ఎక్కువగా ఉంటున్నారు. సైబర్ క్రైమ్ విభాగం సూచనలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ - గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించొద్దని నగర సైబర్ క్రైమ్‌ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు సూచించారు. అటునుంచి రికార్డు చేసిన వీడియో కాల్‌ను మార్ఫింగ్‌చేసి బెదిరించి డబ్బులు గుంజుతారని గ్రహించాలన్నారు. ప్లస్ (+) తో మొదలయ్యే కాల్‌వస్తే పట్టించుకోవద్దని తెలిపారు. అనుమానాస్పదంగా అనిపించినా, మోసపోయినట్లు గ్రహించినా 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మిత్రుడి వాయిస్‌ను ఉపయోగించి మోసం 930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మిత్రుడి వాయిస్‌ను ఉపయోగించి మోసం ఇటీవల ఒక కానిస్టేబుల్‌కి వచ్చిన ఫోన్ కాల్‌లో మిత్రుడి వాయిస్‌తో మాట్లాడించారు. లండన్ నుంచి హైదరాబాద్ వస్తుండగా దిల్లీ ఎయిర్‌పోర్టులో ఆదాయ పన్ను శాఖ అధికారులకు క్లియరెన్స్, ట్యాక్స్ చెల్లించాలంటూ రూ.2.05 లక్షలు వారి ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. జాగ్రత్తలు తప్పనిసరి ఈ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వెంటనే గమనించి స్పందించకూడదు. అధికారులకు క్లియరెన్స్, ట్యాక్స్ చెల్లించాలంటూ రూ.2.05 లక్షలు వారి ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. జాగ్రత్తలు తప్పనిసరి ఈ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వెంటనే గమనించి స్పందించకూడదు.

# విమాన దుర్ఘటనతో భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




ఇరాన్ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరియు అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం దేశీయ మార్కెట్ల పై తీవ్ర ప్రభావం చూపించాయి. ఇవి అంతర్జాతీయ మార్కెట్లకే కాకుండా భారత స్టాక్ మార్కెట్ ను కూడా భారీ నష్టాల్లోకి నెట్టేశాయి. భారత స్టాక్ మార్కెట్లు నేడు భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఈ రెండు కీలక సంఘటనలు దేశీయ మార్కెట్లపైనా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపాయి. దీంతో ఇన్వెస్టర్లు పెట్టుబడుల ఉపసంహారణకు మొగ్గుచూపారు. ఇన్వెస్టర్లలో ఆందోళన.. ఉదయం 9:16 గంటల సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1,121 పాయింట్లు కోల్పోయి 80,570.63 వద్దకు పడిపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ50 334 పాయింట్లు నష్టపోయి 24,553.55 వద్ద ట్రేడ్ అయింది. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు 12 పెరిగి బ్యారెల్‌కు 78 డాలర్లు చేరుకున్నాయి. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేస్తే, చమురు సరఫరా ప్రపంచవ్యాప్తంగా సంక్షోభానికి దారితీయవచ్చు. మార్కెట్లో అస్థిరత తీవ్రంగా పెరిగింది. బ్రాడర్ మార్కెట్ సూచీలు కూడా గురువారం నాటి నష్టాలను కొనసాగిస్తూ భారీగా పతనమయ్యాయి. ఇజ్రాయెల్ దాడులు – ఇరాన్ ప్రతీకారం భావన ఇరాన్ అణు సామర్థ్యాన్ని దెబ్బతీసే లక్ష్యంతో ఆ దేశ అణు మౌలిక సదుపాయాలపై ముందస్తు దాడి చేసినట్టు ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. ఈ సైనిక చర్య నుంచి అమెరికా దూరంగా ఉన్నప్పటికీ, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు వేగంగా పెరిగాయి. ఇది ఆర్థిక మార్కెట్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. బ్రెంట్ ముడిచమురు ధరలు ఏకంగా 12 శాతం పెరిగి బ్యారెల్ దాదాపు 78 డాలర్లకు చేరుకున్నాయి. ఇరాన్ ప్రతీకారంగా హోర్ముజ్ జలసంధిని మూసివేస్తే చమురు సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుందనే భయాలు వ్యక్తమవుతున్నాయి. చమురు ధరల పెరుగుదల కారణంగా విమానయానం, పెయింట్స్, టైర్లు, మండే పదార్థాల రంగాలు ఒత్తిడిలోకి వస్తాయి. అయితే ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియా వంటి చమురు ఉత్పత్తి సంస్థలు ఈ ప్రభావాన్ని తట్టుకునే స్థితిలో ఉన్నాయి. మార్కెట్లు ప్రస్తుతం రిస్క్ తీసుకోవడానికి వెనుకాడే ధోరణిలో ఉంటాయి. అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దేశీయంగా గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ విమానం (ఫ్లైట్ ఏఐ171) టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. ఈ దుర్ఘటనలో విమానంలోని దాదాపు 242 మంది మరణించారు. గత దశాబ్ద కాలంలో ప్రపంచంలోనే ఇది అత్యంత ఘోరమైన విమాన ప్రమాదంగా రికార్డులకెక్కింది. అత్యంత సురక్షితమైన వైడ్‌బాడీ విమానాల్లో ఒకటిగా పేరుపొందిన డ్రీమ్‌లైనర్‌కు ఇదే మొదటి ఘోర ప్రమాదం. బోయింగ్ కంపెనీపై ప్రభావం ఈ వార్తల నేపథ్యంలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, స్పైస్‌జెట్, అహ్మదాబాద్ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్న అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు శుక్రవారం ఉదయం ట్రేడింగ్‌లో నష్టపోయాయి. గురువారం అమెరికా ట్రేడింగ్‌లో బోయింగ్ షేర్లు 5 శాతం పడిపోయాయి. కొత్త సీఈవో కెల్లీ ఓర్ట్‌బర్గ్ ఆధ్వర్యంలో ఉత్పత్తిలో ఇటీవలి పురోగతిని పారిస్ ఎయిర్ షోలో ప్రదర్శించాలని భావిస్తున్న బోయింగ్‌పై ఈ ప్రమాదం తీవ్ర ప్రభావం చూపింది. ప్రమాదంపై సమాచారం సేకరిస్తున్నామని, అయితే ప్రమాద కారణాలపై ఎలాంటి వివరాలు వెల్లడించలేమని బోయింగ్ తెలిపింది. ఈ ప్రమాదం డ్రీమ్‌లైనర్ మోడల్‌పై నమ్మకాన్ని దెబ్బతీసింది. అమెరికా మార్కెట్లో బోయింగ్ షేర్లు 5 శాతం తగ్గాయి. కొత్త దినివీ కెల్లీ ఓర్ట్‌బర్గ్‌కు ఇది సవాలుగా మారింది. పారిస్ ఎయిర్ షోలో ప్రదర్శించాల్సిన ప్రోగ్రెస్‌పై కూడా ఈ ప్రమాదం నీడ వేసే అవకాశం ఉంది.





## విమాన ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ

గుజరాత్అహ్మదాబాద్ లో ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన ప్రదేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. విమానం కూలిన ప్రదేశానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురువారం మధ్యాహ్నం, అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే మేఘనీనగర్ ప్రాంతంలో కూలిపోయిన విషయం విదితమే. పలువురు ప్రముఖుల పరామర్శ.. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి వెళ్లారు మోదీ. విమాన ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అయితే ప్రధాని వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. సహాయక కేంద్రాల ఏర్పాటు– ఎయిరిండియా చర్యలుప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుల కుటుంబాల కోసం ఎయిరిండియా ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రకటించింది. అహ్మదాబాద్, ముంబయి, ఢిల్లీ, గాట్విక్ విమానాశ్రయాలలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. మృతుల కుటుంబ సభ్యులు సభ్యుల అహ్మదాబాద్ కు సకాలంలో చేరుకోవడానికి కేంద్రాల సహాయాన్ని తీసుకోవచ్చని చెప్పింది. సహాయం కోసం భారత్ లో ఉన్న వారు: 1800 5691 444, బయట దేశాల ఉన్నవారు : +91 8062779200 హాట్‌లైన్ నంబర్లను సంప్రదించాలని కోరింది. ఎయిరిండియా ఎండీ, సీఈఓ పర్యటన ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి శుక్రవారం ఉదయం వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలానికి ఫోరెన్సిక్స్ బృందాలు చేరుకున్నాయి.



## భారత్ కు ఎలాంటి సాయం చేసేందుకైనా సిద్ధం -ట్రంప్

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ట్విటర్ ద్వారా చేసిన ప్రకటనలో ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎయిర్ ఇండియా విమానం క్రాష్ అయ్యిందని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇది ఒక భయంకరమైన ఘటన" అని పేర్కొన్నారు. ఈ ప్రకటనలో ట్రంప్ ప్రమాద తీవ్రతను గుర్తుపరిచి, బాధితులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భారతదేశానికి పూర్తి మద్దతు – ట్రంప్ హామీ ట్రంప్ తన ట్వీట్‌లో భారత్‌కు తాను ఏవిధమైన సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశానికి అవసరమైతే, ఏ విధమైన సాయానికి నేను సిద్ధంగా ఉన్నాను. అమెరికా భారత ప్రజలతో కలిసి ఉంది" అని స్పష్టం చేశారు. ఇది అమెరికా తరఫున మానవీయతకు పెద్ద ఉదాహరణగా భావించబడుతోంది. అంతర్జాతీయంగా కూడా ఈ ప్రమాదంపై పలువురు నేతలు స్పందిస్తున్నారు. భారతదేశంపై ట్రంప్ నమ్మకం ఇలాంటి విపత్తులను ఎదుర్కోవడంలో భారతదేశం సత్తా ఉన్న దేశమని ట్రంప్ కొనియాడారు. భారత్ చాలా బలమైన దేశం. ఇలాంటి సంఘటనలను ఎలా ఎదుర్కోవాలో, ఎలా నిర్వహించాలో ఆ దేశానికి బాగా తెలుసు," అంటూ భారత ప్రభుత్వానికి తన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ సందేశం భారత ప్రజల్లోకి మద్దతు కలిగించడంతోపాటు, అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు మిత్రదేశాల మద్దతు ఎలా ఉందనేది స్పష్టమవుతోంది.

## ఆనంద కుటుంబం కాస్త అగ్నికి ఆహుతి



జూన్ 12వ తేదీ అహ్మదాబాద్ నగరానికి మరిచిపోలేని విషాదాన్ని మిగిల్చింది. మధ్యాహ్నం 1:38 గంటల సమయంలో ఎయిరిండియా ఏఐ171 విమానం ఆకాశం నుంచి కుప్పకూలి ఓ ఊహించని అగ్ని ప్రమాదాన్ని సృష్టించింది. ఈ ఘోర విమాన ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది, మెడికల్ హాస్టల్‌పై విమానం పడటంతో అక్కడి 24 మంది విద్యార్థులు కూడా మృత్యువాత పడ్డారు. సెల్ఫీ.. చివరి జ్ఞాపకం!అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో రాజస్థాన్‌కు చెందిన 10 మంది మృతి చెందగా వృత్తిరీత్యా లండన్‌లో స్థిరపడాలని బయల్దేరిన డాక్టర్ ప్రతీక్ జోషి, ఆయన భార్య డాక్టర్ కోమి వ్యాస్ వారి ముగ్గురు పిల్లలు మిరాయ, నకుల్, ప్రద్యుత్ మృతి చెందారు. వీరిని రాజస్థాన్‌లో బన్స్వారాకు చెందిన వారిగా గుర్తించారు. ప్రతీక్ జోషి, అతని భార్య కోమి వ్యాస్, వారి కవల కుమారులు ప్రద్యుత్, నకుల్, పెద్ద కుమార్తె మిరాయగా గుర్తించారు. ప్రమాదానికి ముందు ప్రతీక్ జోషి కుటుంబం విమానంలో తీసుకున్న సెల్ఫీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఎంతో ఆనందంగా కుంటుంబంతో లండన్ వెళ్తున్న ప్రతీక్ జోషి అక్కడే ఫ్యామిలీతో ఉండాలని ప్లాన్ చేసుకున్నాడు. ఇక భార్య కోమి వ్యాస్ తన డాక్టర్ ఉద్యోగాన్ని కూడా వదులుకుని పిల్లలు, భర్తతో కలిసి సంతోషంగా ఉండాలని కోటి ఆశలతో కుటుంబంతో లండన్ బయల్దేరింది. కాని తానొకటి తలిస్తే దైవం మరొకటి తలచినట్లు విమాన ప్రమాదం మొత్తం కుటుంబాన్న బలి తీసుకుంది. ఈ హృదయ విదారక ఘటన ప్రతి ఒక్కరినీ కంటనీరు పెట్టిస్తుంది. అదృష్టం కొంత మందికి తప్పింది ఈ ప్రమాదంలో ప్రయాణించిన 242 మందిలో కేవలం ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఆయన బ్రిటన్ పౌరుడు అయినప్పటికీ భారతీయ మూలాలకు చెందిన వ్యక్తి. మిగిలిన ప్రయాణికులు, సిబ్బంది అందరూ అగ్నికి ఆహుతయ్యారు. ప్రతీక్ జోషి కుటుంబం కలలన్నీ కలసిపోయాయి ప్రతీక్ జోషి గత ఆరేళ్లుగా లండన్‌లో ఉంటున్నారు. అక్కడ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఆయన ఇండియాలోని భార్య, పిల్లలను లండన్ తీసుకెళ్లి అక్కడ స్థిరపడాలని కలలు కన్నాడు. కానీ ఊహించని ప్రమాదంతో ఆ కుటుంబం ఆశలన్నీ కరిగిపోయాయి. వారి ముగ్గురు పిల్లల్లో ఇద్దరు ఐదేళ్ల కవలలు. పెద్ద కుమార్తె మిరాయకు తొమ్మిదేళ్లు. ఏఐ171 విమానంలో ప్రయాణించిన 242 మందిలో 241 మంది మృతి చెందినట్లు ప్రకటించింది. మృతుల్లో 229 మంది ప్రయాణికులు కాగా 12 మంది సిబ్బంది ఉన్నారు. ఇందులో భారతీయులు 169 మంది, 53 మంది బ్రిటిష్ పౌరులు, 7 మంది పోర్చుగీస్, 1 కెనడియన్ ఉన్నారు. ఒకేఒక్క భారత సంతతికి చెందిన బ్రిటన్ పౌరుడు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. విమానం ఓ మెడికల్ హాస్టల్‌పై పడటంతో 25 మంది మెడికోలు మృతి చెందారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 265కు చేరింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన నిమిషాల్లోనే ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.

## బెంగళూరులో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురి మృతి




కర్ణాటక రాష్ట్రం బెంగళూరు రూరల్ జిల్లాలో శుక్రవారం ఉదయం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)కు చెందిన బస్సు, ఒక లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 16 మంది తీవ్రంగా గాయపడగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. చిత్తూరు జిల్లాకు చెందినవారే మృతులు ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాకు చెందిన వారని పోలీసులు గుర్తించారు. వీరిలో కేశవ రెడ్డి (44), తులసి (21), నాలుగేళ్ల చిన్నారి ప్రణతి, ఏడాది పసికందు మరియా ఉన్నారు. బెంగళూరు నగర శివార్లలోని హోస్కోటే తాలూకా, గొట్టిపుర గేట్ వద్ద కోలార్‌హోస్కోటే జాతీయ రహదారిపై ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి గల అనుమానిత కారణాలుతిరుపతి నుంచి బెంగళూరుకు ప్రయాణికులతో వెళ్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు, అదే మార్గంలో వెళ్తున్న ఒక లారీని అధిగమించే ప్రయత్నంలో అదుపుతప్పింది. వేగంగా వెళ్తున్న బస్సు లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాద ధాటికి బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే హోస్కోటేలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కర్ణాటకలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఇటీవలి కాలంలో కర్ణాటకలో ఇలాంటి ఘోర రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మే 21న విజయపుర జిల్లాలో ఎస్‌యూవీ, బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో ఆరుగురు మరణించారు. మే 12న చిత్రదుర్గ జిల్లాలో, బెంగళూరు సమీపంలోని హోస్కోటే పట్టణంలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. చిత్రదుర్గలో కారు, ట్రక్కు ఢీకొని ముగ్గురు మరణించగా, హోస్కోటేలో టెంపో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందారు రహదారి భద్రతపై ప్రశ్నలుఈ ప్రమాదంతో మరోసారి డ్రైవర్ల నిద్రమత్తు, అనవసర వేగం అనే అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. రాత్రిపూట డ్రైవింగ్‌కి శక్తివంతమైన నిబంధనలు అవసరం. బస్సు డ్రైవర్లకు రెస్టింగ్ మెకానిజం, వేగ నియంత్రణ వ్యవస్థలు తప్పనిసరిగా ఉండాలి. ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చేయాలంటే ఇతర సంస్థలు డ్రైవర్ల వ్యవస్థపై పునర్విశ్లేషణ చేయాలి. ప్రభుత్వం, రహదారి భద్రత శాఖలు కలసి రహదారి నియమాలు మరింత కఠినంగా అమలు చేయాలి. ఆటోమెటిక్ బ్రేకింగ్ సిస్టమ్స్, వాహన ట్రాకింగ్, ఫ్యాటిగ్ మానిటరింగ్ వంటి సాంకేతికతల వినియోగాన్ని పెంచాలి.

## భారత్‌కు భారీ షాక్..ఒక్కటైన అమెరికా, చైనా




ఇప్పటిదాకా కయ్యానికి కాలుదువ్వుకున్న డ్రాగన్ కంట్రీ చైనా అగ్రరాజ్యం అమెరికా మళ్లీ దౌత్య సంబంధాల్లో ఒక్కటైనట్లుగా తెలుస్తోంది. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నాడు. అదే రేర్ ఎర్త్ మాగ్నెట్ ఒప్పందం.. ఈ ఒప్పందం ప్రకారం.. చైనా ఇప్పుడు అమెరికన్ కంపెనీలకు అరుదైన రేర్ ఎర్త్ మాగ్నెట్ మూలకాలను సరఫరా చేస్తుంది. దీనికి ప్రతిగా చైనా విద్యార్థులు యుఎస్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో చదువుకోవడానికి అనుమతించింది ట్రంప్ సర్కారు.. భారతదేశ ఆటో పరిశ్రమ తీవ్ర సంక్షోభం అయితే అంతా బానే ఉంది కాని.. ఇప్పుడు ఆ రెండు దేశాల ఒప్పందంతో భారత్ కు సమస్యలు ఎదురుకానున్నాయి. భారతదేశ ఆటో పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోవలిసి రావొచ్చు. భారతదేశానికి అరుదైన లోహకాలు లభించకపోతే, ఆటో పరిశ్రమలోని నిజు రంగాలు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉంది. చైనాలోని భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్, చైనా ఉప విదేశాంగ మంత్రి సన్ వీడాంగ్ మధ్య ఈ రేర్ ఎర్త్ మాగ్నెట్ కి సంబంధించిన కీలక చర్చలు జరిగినా ఓ కొలిక్కి రాలేదని తెలుస్తోంది. దీనిపై ఇంకా ఎటువంటి ప్రకటనా విడుదల కాలేదు. ఈ లోపే చైనా – అమెరికా మధ్య దీనిపై ఒప్పందం జరిగిపోయింది. ఇక సుంకం (ట్రంప్ టారిఫ్) విషయంలో చైనాతో అమెరికాకు ఒప్పందం కుదిరిందని, దీని కారణంగా అమెరికా 55 ప్రయోజనం పొందుతుండగా, చైనాకు 10 ప్రయోజనం మాత్రమే లభిస్తుందని డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. అదే సమయంలో రెండు దేశాల మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని కూడా ప్రకటించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద రేర్ ఎర్త్ మినరల్స్ ఉత్పత్తిదారుగా చైనా ఉంది. అంతర్జాతీయ ఇంధన సంస్థ ప్రకారం.. ప్రపంచ మైనింగ్ అరుదైన లోహకాల ఉత్పత్తిలో చైనా 61 శాతం వాటాను కలిగి ఉంది. అందుకే కొన్నింటిలో భారతదేశం, అమెరికా వంటి దేశాలకు చైనాతో వాణిజ్యం చాలా చౌకైనదిగా భావిస్తుంటారు. ఎగుమతులు ఇలాగే నిలిచిపోతే.. భారతదేశంలో ఎలక్ట్రానిక్ వస్తువులు ఖరీదైనవిగా మారవచ్చు. ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. దిని కార్లకు మోటారు, డ్రైవింగ్ పవర్ స్టీరింగ్, విండ్‌స్క్రీన్ వైపర్ మొదలైన వాటికి ఈ ఎర్త్ మాగ్నెట్‌లు అవసరం తప్పనిసరి. ఈ నేపథ్యంలో వీటి ధరలు కూడా భారీగా పెరిగే ఛాన్స్ ఉంది. ఈ అరుదైన లోహకం లేకుండా ఏ వాహనం కూడా తయారీ కాదు. వాహనాల మోటార్ నుండి స్టీరింగ్, బ్రేక్‌లు, వైపర్‌లు, ఆడియో పరికరాల వరకు అన్ని వ్యవస్థలలో దీన్ని ఉపయోగిస్తారు. ఇక స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, ఎలక్ట్రిక్ వాహనాలు, విండ్ టర్బైన్‌లు, సోలార్ ప్యానెల్‌లు, బ్యాటరీలలో కూడా రేర్ ఎర్త్ ఎలిమెంట్‌లను ఉపయోగిస్తున్నారు.

## ఇరాన్‌పై ఇజ్రాయెల్ భారీ పేలుళ్లు.

మధ్యప్రాచ్యంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ఇజ్రాయెల్ ఈ తెల్లవారుజామున ఇరాన్‌పై ఆకస్మికంగా వైమానిక దాడులకు దిగింది. టెహ్రాన్ నగరంలో ఒక్కసారిగా భారీ పేలుళ్లు సంభవించాయి. ఇరాన్ అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు జరిగినట్టు సమాచారం. ఇజ్రాయెల్ సైనిక అధికారులు స్పందిస్తూ, ఇది ఆత్మరక్షణ చర్య" అని పేర్కొన్నారు. డజన్ల కొద్దీ యుద్ధ విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ఇరాన్ ఇప్పటికే 15 అణు వార్‌హెడ్‌ల స్థాయికి సరిపడే యురేనియం నిల్వ చేశుందని ఆరోపిస్తున్నారు. అణ్వాయుధ తయారీ కోసం అవసరమైన దశకు చేరుకుందంటూ నిందలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ దాడులు జరిగినట్టుఇజ్రాయెల్ వెల్లడించింది. ఇజ్రాయెల్‌లో అప్రమత్తత – అత్యవసర పరిస్థితి అమల్లో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగవచ్చన్న ఆందోళనతో ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. దేశంలో రక్షణ చర్యలు పెంచారు. పౌరులను అప్రమత్తం చేసే విధంగా సైరన్‌లు మోగించారు. టెహ్రాన్‌లో పొగలు.. ప్రజలు భయాందోళనలో టెహ్రాన్ నగరంలో ఒక్కసారిగా పేలుళ్లు, పొగలు ప్రజలను భయపెట్టాయి. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగలు ఆవరించాయి. క్షిపణుల దాడుల ధ్వని సమీప నగరాలకు వినిపించిందని నివేదికలు చెబుతున్నాయి. దాడుల్లో ఏయే ప్రాంతాలు దెబ్బతిన్నాయో స్పష్టంగా తెలియదు. ప్రాణనష్టం వివరాలు ఇంకా వెల్లడికావలసి ఉంది. అమెరికా స్పందన – మాకేమీ సంబంధం లేదుఈ దాడులపై అమెరికా తక్షణమే స్పందించింది. తమకు ఇందులో ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేసింది.

## ఇరాన్‌పై ఇజ్రాయెల్ వార్..ముడి చమురు ధరలకు రెక్కలు!



ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లలో తీవ్ర ప్రకంపనలు సృష్టించాయి. ఇవాళ తెల్లవారుజామున ఇరాన్‌లోని కొన్ని లక్ష్యాలపై ఇజ్రాయెల్ సైనిక దాడి చేయడంతో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరా భద్రతపై తీవ్ర ఆందోళనలకు దారితీసింది. ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం మీద ప్రభావం మార్కెట్ విశ్లేషకుల సమాచారం ప్రకారం, ఈ దాడి వార్త వెలువడిన కొన్ని గంటల్లోనే బ్రెంట్ ముడి చమురు ఫ్యూచర్స్ ధరలు 4 శాతానికి పైగా పెరిగాయి. ఈ ధరలు 2024 ప్రారంభంలో నమోదైన గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయని నిపుణులు తెలిపారు. మధ్యప్రాచ్యంలో ముఖ్యంగా ఇంధన సంపన్న ప్రాంతాలలో ఏ చిన్న భౌగోళిక, రాజకీయ అస్థిరత ఏర్పడినా అది ప్రపంచ చమురు సరఫరాపై ఎంత తీవ్ర ప్రభావం చూపుతుందో ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ఇరాన్ ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతిదారులలో ఒకటి కావడం, ప్రపంచంలోని ఐదో వంతు చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి ఈ ప్రాంతంలో ఉండటంతో ఇక్కడ జరిగే ప్రతి పరిణామాన్ని వ్యాపారులు, విధాన రూపకర్తలు నిశితంగా గమనిస్తున్నారు. గ్లోబల్ మార్కెట్లకు షాక్ గ్లోబల్ ఎనర్జీ కన్సల్టెంట్స్‌కు చెందిన కమోడిటీస్ విశ్లేషకుడు మహేశ్ పటేల్ మాట్లాడుతూ.. ఇరాన్ నుంచి చమురు ఎగుమతులు తగ్గినా లేదా హోర్ముజ్ జలసంధి ద్వారా రవాణాకు అంతరాయం కలిగినా సరఫరా తగ్గి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది" అని అన్నారు. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే లేదా మరిన్ని సైనిక చర్యలు జరిగితే ఇంధన మార్కెట్లలో మరింత అస్థిరతకు దారితీస్తుందని ఇంధన నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే భారత్ సహా పలు దేశాలు తమ దేశాల్లో ఇంధన ధరలు, ద్రవ్యోల్బణంపై దీని ప్రభావం ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశాయి. ఐఈఏ, ఐఎంఎఫ్ సంయమన పిలుపు ఈ ఆకస్మిక ధరల పెరుగుదల నేపథ్యంలో అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ) సంయమనం పాటించాలని పిలుపునిచ్చింది. అవసరమైతే మార్కెట్‌ను స్థిరీకరించడానికి సభ్య దేశాలు తమ వ్యూహాత్మక నిల్వలను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నాయని ఐఈఏ ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా విస్తృత ప్రాంతీయ సంఘర్షణను నివారించడానికి దౌత్యపరమైన పరిష్కారాలను కనుగొనాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న విధాన రూపకర్తలు కోరుతున్నారు. భవిష్యత్తుపై అంచనాలు ఇజ్రాయెల్ మరో దాడికి సిద్ధమవుతే, చమురు ధరలు మరింత పెరుగుతాయి. హోర్ముజ్ జలసంధి మూత పడితే ప్రపంచ మార్కెట్లు గందరగోళానికి గురవుతాయి. డాలర్ బలపడటం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధానాలకు కూడా ఇది ప్రభావం చూపే అవకాశం. ఈ పరిణామాలు సుస్థిరంగా కొనసాగితే గ్లోబల్ చమురు మార్కెట్లే కాదు, సామాన్య ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు. ఇది గట్టి హెచ్చరిక. రాజకీయంగా, ఆర్థికంగా ప్రపంచం ఎంత అనుసంధానమైపోయిందో మరోసారి నిరూపించబడింది.

## మెట్రో పనులపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలకంగా భావిస్తున్న మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు తాత్కాలిక ఆటంకం ఎదురైంది. చార్మినార్, ఫలక్‌నుమా వంటి వారసత్వ కట్టడాల సమీపంలో పనులు చేపట్టవద్దని హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు వారసత్వ కట్టడాల పరిరక్షణపై అధ్యయనం లేకుండా, వాటి సమీపంలో మెట్రో కారిడాం 6 పనులు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ (ఏపీడబ్ల్యూఎఫ్) హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. ప్రభుత్వానికి గడువు మంజూరు ఈ కేసును తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, మెట్రో పనుల కారణంగా చార్మినార్ ఫలక్ నుమాతో పాటు పలు నిర్మాణాలకు ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ వారసత్వ కట్టడాల రక్షణ చట్టం, కేంద్ర పురావస్తు శాఖ చట్టం నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నాకే పనులు చేపట్టేలా ఆదేశాలివ్వాలని కోరారు. దీనిపై ప్రభుత్వం తరఫున కౌంటర్ దాఖలు చేయడానికి మూడు వారాల గడువు కావాలని అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాజ్‌ఖాన్ కోరగా ధర్మాసనం అనుమతిస్తూ విచారణను వాయిదా వేసింది. రూ. 19 వేల కోట్ల మెట్రో రెండో దశ ప్రాజెక్టు హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును దాదాపు రూ. 19 వేల కోట్ల అంచనాతో ప్రతిపాదించారు. 3 మార్గాల్లో 86.5 కి.మీ. ప్రతిపాదించారు. జేబీఎస్ శామీర్‌పేట; జేబీఎస్ మేడ్చల్; శంషాబాద్ విమానాశ్రయంఫ్యూచర్‌సిటీ మార్గాలను ఇందులో చేర్చారు. హెచ్ఏఎంఎల్ నుంచి ప్రాజెక్ట్ నివేదిక సమర్పణ ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్)ను హెచ్ఏఎంఎల్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని హైదరాబాద్ ఎయిర్ పోర్టు మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) బోర్డు ఇటీవల ఆమోదం తెలపడంతో నివేదిక తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపిన తర్వాత కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

## సోనమ్ చనిపోయిందని నమ్మించేందుకు మాస్టర్ ప్లాన్

రాజా రఘువంశి హత్యకేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. భార్యే తన ప్రియుడి కోసం సుపారీ ఇచ్చి మరీ రాజా రఘువంశి ని చంపించింది. అయితే రోజులు గడుస్తున్నా కొద్దీ ఈ కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. భర్తను చంపించిన తర్వాత తాను కూడా హత్యకు గురైనట్లు అందరినీ నమ్మించేందుకు వీరు ప్లాన్ చేశారు. ముఖ్యంగా మరో మహిళను చంపి ఆ మృతదేహాన్ని కాల్చేసి, ఆపై రాజా రఘువంశి మృతదేహం పక్కన ఉంచాలనుకున్నారు. కానీ అదృష్టవశాత్తు వారు వెళ్లిన ప్రాంతంలో పర్యాటకులు ఎక్కువగా ఉండడం వల్ల ఈ ప్లాన్ బెడిసి కొట్టింది. అయితే ఈ విషయాలన్నీ విచారణలో తేలినట్లు నేరుగా పోలీసులు వెల్లడించారు. ప్రధాన సూత్రధారి మే 11వ తేదీన రాజా, సోనమ్ వివాహం జరగకముందే ఈ హత్యకు పథక రచన చేసినట్లు పోలీసులు చెప్పారు. ఈ కేసులో సోనమ్ ప్రియుడు రాజ్ కుశ్వాహా నే కుట్రకు ప్రధాన సూత్రధారి కాగా సోనమ్ సహ కుట్రదారుగా వ్యవహరించినట్లు ధ్రువీకరించారు. వీరి ప్రథకం ప్రకారం, రాజా హత్య తర్వాత సోనమ్ అదృశ్యమైనట్లు అందరినీ నమ్మించాలనుకున్నారు. అందుకోసం ఆమె నదిలో కొట్టుకుపోయినట్లు చిత్రీకరించాలని భావించారు. లేదా మరెవరైనా మహిళను చంపేసి, సగం కంటే ఎక్కువగా కాల్చేసి ఆ మృతదేహాన్ని సోనమ్ మృతదేహంగా చూపించాలని పథకం వేసుకున్నట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. ప్లాన్ ప్రకారమే సోనమ్ తన భర్త రాజా రఘువంశిని మే 20వ తేదీన హనీమూన్ కోసం మేఘాలయకు తీసుకువెళ్లింది. బస్సులలో ప్రయాణిస్తూ అక్కేడే మే 23వ తేదీన సుపారీ ఇచ్చిన ముగ్గురు నిందితులు, సోనమ్ కళ్లెదుటే రాజాను దారుణంగా హత్య చేశారు. హత్య అనంతరం సోనమ్ బురఖా ధరించి టాక్సీ, బస్సులలో ప్రయాణిస్తూ మధ్యప్రదేశ్ కు పారిపోయింది. ముందుగా గువాహటిలో రఘువంశిని చంపాలని చూసినప్పటికీ అక్కడ పర్యటకులు ఎక్కువగా ఉండడంతో అది కుదరలేదు. దీంతో నిందితులు షిల్లాంగ్‌కు వెళ్లాలని ప్రణాళిక వేసుకున్నారు. ఇవన్నీ కుదరకపోతే ఫొటో తీసుకుందామన్న నెపంతో తానే భర్తను లోయలోకి నెట్టేస్తానని కూడా సోనమ్ తన ప్రియుడికి చెప్పినట్లు సమాచారం.

వార్త

ఎక్కడ అహంకారం ప్రారంభమవుతుందో అక్కడ మనిషి పతనం కూడా ప్రారంభమవుతుంది...

-శ్రీ రామకృష్ణ పరమహంస

# మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో 19 సిక్సర్లతో ప్రపంచ రికార్డు!




ఎంఎల్‌సీ 2025 సీజన్ ప్రారంభ మ్యాచ్‌నే ఫిన్ అలెన్ పండగగా మార్చాడు. ఓక్లాండ్ కొలీజియం వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓపెనర్ తన బ్యాటింగ్‌తో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. వాషింగ్టన్ ఫ్రీడమ్ బౌలర్లపై బులెట్‌లా దూసుకొచ్చాడు. మ్యాచ్ ప్రారంభం నుంచే అలెన్ మైదానాన్ని సిక్సర్లతో కంపింపజేశాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కి దిగిన శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌కి అలెన్ మెరుపు ఆరంభం ఇచ్చాడు. కేవలం 14 బంతుల్లోనే ఐదు సిక్సర్లు కొట్టి 40 పరుగులు చేశాడు. తర్వాత మళ్లీ వేగాన్ని పెంచాడు. 20 బంతుల్లోనే అర్ధశతకం పూర్తిచేసి దూకుడుకు బాటలు వేశాడు. ఆ తర్వాత కేవలం 34 బంతుల్లోనే శతకం సాధించాడు. ఇది ఎంఎల్‌సీ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. ఇతిహాసం రాసిన 19 సిక్సర్లు అలెన్ ఆట అక్కడే ఆగలేదు. సెంచరీ తర్వాత కూడా రెచ్చిపోయి ఆడాడు. వరుసగా బౌండరీలు, సిక్సర్లు బాదుతూ 19వ సిక్సర్‌తో క్రిస్ గేల్, సాహిల్ చౌహాన్‌ల రికార్డును చెరిపేశాడు. ఇప్పటివరకు ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక టీ20 సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా అలెన్ కొత్త చరిత్ర లిఖించాడు. అదే సమయంలో కేవలం 49 బంతుల్లోనే 150 పరుగులు చేసి మరో అరుదైన రికార్డు సాధించాడు. చివర్లో ఓటమి కానీ విజయం రాసిన ఇన్నింగ్స్ అంతా బాగానే సాగుతుండగా, 20వ సిక్సర్ కోసం ప్రయత్నించిన అలెన్ చివరికి పెవిలియన్ చేరాడు. కానీ అప్పటికే 51 బంతుల్లో 151 పరుగులు చేసి తన పని పూర్తిచేశాడు. ఆయన వీరవిహారంతో యూనికార్న్స్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 269 పరుగులు చేసింది. ఇది అమెరికాలో టీ20ల్లో ఇప్పటివరకు వచ్చిన అత్యధిక జట్టు స్కోరు కావడం గమనార్హం. ఐకానిక్ రికార్డుల జాబితా ఫిన్ అలెన్ – 19 సిక్సర్లు (2025, యూనికార్న్స్ ఫ్రీడమ్) క్రిస్ గేల్ – 18 సిక్సర్లు (2017, రంగ్‌పూర్ డైనమైట్స్) సాహిల్ చౌహాన్ – 18 సిక్సర్లు (2024, ఎస్టోనియా సైప్రస్). ఫిన్ అలెన్ ఇన్నింగ్స్‌తో టీ20కి నూతన ఉత్సాహం వచ్చిందని చెప్పొచ్చు. ఈ బ్యాటింగ్ ప్రదర్శన ఎంఎల్‌సీని ప్రపంచవ్యాప్తంగా హైలైట్ చేస్తోంది.

# ఓటీటీలో కి ఏస్ సినిమా



తమిళ నటుడు విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం మే 23న విడుదలైన విషయం తెలిసిందే. అరుముగ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, బాక్సాఫీస్ వద్ద మాత్రం ఈ చిత్రం ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడంతో డిజాస్టర్గా నిలిచింది. విడుదలైన మొదటి వారంలోనే ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన వచ్చిందని సినీ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఈ చిత్రం ఇప్పుడు థియేటర్ల నుంచి ఓటీటీలోకి తక్కువ సమయంలోనే అడుగుపెట్టింది. ఏ విధమైన ప్రకటన లేకుండా ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. సాధారణంగా సినిమాలు ఓటీటీలోకి వచ్చేటప్పుడు స్ట్రీమింగ్ డేట్‌ను ముందుగానే ప్రకటిస్తుంటారు. కానీ ఏస్ విషయంలో అలాంటిదేమీ లేకపోవడం గమనార్హం. ఆశ్రయంఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడీగా రుక్మిణీ వసంత్ నటించగా, కామెడీ నటుడు యోగిబాబు, పృథ్వీరాజ్, తదితరులు కీలక పాత్రల్లో నటించారు. కథేంటంటే, జైలు నుంచి విడుదలైన బోల్ట్ కాశీ (విజయ్ సేతుపతి) కొత్త జీవితం మొదలుపెట్టేందుకు మలేసియాకు వస్తాడు. అక్కడ జ్ఞానానందం (యోగి బాబు) అతనికి ఆశ్రయం కల్పిస్తాడు. కల్పన (దివ్యా పిళ్లై) నడిపే హోటల్‌లో చెఫ్‌గా కాశీ పనిలో చేరతాడు. ఈ క్రమంలో రుక్మిణి (రుక్మిణి వసంత్)తో ప్రేమలో పడతాడు. తన పెంపుడు తండ్రి రాజా దొరై నుంచి ఇంటిని విడిపించుకోవడానికి ఆమె డబ్బు కూడబెడుతున్న విషయం తెలుసుకుంటాడు. ప్రమాదకరమైన మరోవైపు తన యజమాని కల్పన కూడా హోటల్ లోన్ కట్టలేక ఇబ్బంది పడుతుంది. దీంతో వీరిద్దరి సమస్యలను తీర్చడానికి జ్ఞానానందం తో కలిసి బోల్ట్ కాశీ మలేసియాలో అక్రమ వ్యాపారాలు నడిపించే ధర్మ(అవినాశ్) దగ్గర అప్పు తీసుకుంటారు. ఈ క్రమంలో వడ్డీ కట్టడం ఆలస్యమైతే ప్రాణాలు తీసే ధర్మ ఉచ్చులో వారు చిక్కుకుంటారు. ఈ ప్రమాదకరమైన పరిస్థితి నుంచి బోల్ట్ కాశీ ఎలా బయటపడ్డాడు? బ్యాంకు దోపిడీతో సంబంధం ఏమిటి? ఈ నేరాలన్నిటి నుంచి తప్పించుకుని, తాను ప్రేమించిన రుక్మిణితో సంతోషంగా జీవిస్తాడా? అసలు బోల్ట్ కాశీ గతం ఏమిటి? చివరికి అతను ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే.

# రేపు బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ భేటీ

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శనివారం ఓ కీలక అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనుంది. ఐపీఎల్ ముగిసిన తర్వాత జరుగుతున్న ఈ భేటీకి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోంది. ముఖ్యంగా లీగ్‌ను గెలిచిన జట్ల విజయోత్సవ ర్యాలీలు, కొత్త నియమ నిబంధనలపై ఈ సమావేశంలో బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుందని సమాచారం. భారత క్రికెట్ బోర్డు ఎప్పటికప్పుడు సంచలన నిర్ణయాలతో అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. ఇండియన్ క్రికెట్ బాగు కోసం చేయాల్సిన మార్పుచేర్పుల విషయంలో బోర్డు ఎప్పుడూ వెనుకాడదు. ఇది గతంలో ఎన్నోసార్లు చూశాం. సరికొత్త నిబంధనలు తీసుకొస్తూ సమస్యలకు చెక్ పెడుతూ ఉంటుంది. ఇదే క్రమంలో తాజాగా మరోసారి నయా రూల్స్ తీసుకొచ్చేందుకు సన్నద్ధమవు తున్నట్లు తెలుస్తోంది. జూన్ 4న నిర్వహించిన ఆర్సీబీ విక్టరీ పరేడ్ సందర్భంగా తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ ఫ్రాంచైజీ లు నిర్వహించే వేడుకల విషయంలో కొత్త నియమ, నిబంధనలను తీసుకొచ్చేందుకు రెడీ అవుతోందట బీసీసీఐ. ఈ మీటింగ్‌ను వర్చువల్‌గా నిర్వహించనున్నట్లు సమాచారం. ఇకపోతే, తొక్కిసలాట ఘటనలో అరెస్టైన ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసలె కు కర్నాటక హైకోర్టు గురువారం బెయిల్ మంజూరుచేసింది. జూన్ 6న కర్నాటక పోలీసులు నిఖిల్‌తో పాటు డీఎన్ఎ ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు చెందిన ఇద్దరు ప్రతినిధులనుఅదుపులోకి తీసుకున్నవిషయం విదితమే.

# అహ్మదాబాద్ ప్రమాదం.. కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా




పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న భారీ చిత్రం కుబేరా ఈ సినిమాలో తమిళ స్టార్ హీరో ధనుష్, టాలీవుడ్ కింగ్ నాగార్జున, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమా మొదటి నుంచి ఎంతో క్రేజ్‌ను సొంతం చేసుకుంది. శేఖర్ కమ్ముల తరహాలో సున్నితమైన భావోద్వేగాలతో కూడిన కథతో వస్తుందా లేక కొత్త జోనర్ లో సోషల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతుందా అన్న చర్చలు ఇండస్ట్రీలో నడుస్తున్నాయి. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్నా వంటి విభిన్న నటనకు పేరుగాంచిన నటులు ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతుండటంతో ఈ చిత్రం పట్ల అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ లిలిశి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇందులో భాగంగానే నేడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ట్రైలర్ లాంఛ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ క్రమంలోనే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరుగడంతో 241 మంది మరణించారు. దీంతో వారికి నివాళులు అర్పిస్తూ ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసుకుంది చిత్రయూనిట్. త్వరలోనే కొత్త తేదీతో ముందుకు రాబోతున్నట్లు ప్రకటించింది.

# కరిష్మా కపూర్ మాజీ భర్త మృతి



బాలీవుడ్ నటి కరిష్మా కపూర్ మాజీ భర్త, పారిశ్రామికవేత్త కన్నుమూత ప్రముఖ పారిశ్రామికవేత్త, బాలీవుడ్ నటి కరిష్మా కపూర్ మాజీ భర్త అయిన (53) హఠాన్మరణం దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఇంగ్లాండ్‌లోని గార్డ్స్ పోలో క్లబ్ వేదికగా జరిగిన పోలో మ్యాచ్‌లో పాల్గొంటుండగా, ఆయన అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, సంజయ్ ఒక తేనెటీగను అనుకోకుండా మింగినట్లు తెలియగా, దీని వల్ల తీవ్రమైన అలెర్జీ రియాక్షన్ ఏర్పడి ఆయన శ్వాస తీసుకోలేకపోయారు. ఈ పరిస్థితి గుండెపోటుకు దారితీసి, అక్కడికక్కడే ఆయన ప్రాణాలు విడిచినట్లు వైద్యనిపుణులు తెలిపారు. ఆటను తక్షణమే నిలిపివేసి వైద్య సాయం అందించినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషాదకర సంఘటనతో వ్యాపార, సినీ, క్రీడా రంగాల ప్రముఖులు తీవ్రంగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆటోమోటివ్ రంగంలో సంజయ్ కపూర్ అపూర్వ నాయకత్వం సంజయ్ కపూర్ భారత ఆటోమోటివ్ రంగంలో కీలకమైన వ్యక్తి. ఆయన సోనా కామ్‌స్టార్ సంస్థకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తూ, ఆ కంపెనీని ఆటోమోటివ్ విడిభాగాల తయారీలో, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలకు అవసరమైన భాగాల ఉత్పత్తిలో ప్రపంచస్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాన పాత్ర పోషించారు. అలాగే ఆటోమోటివ్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా ఆయన తన నాయకత్వ పటిమతో, దార్శనికతతో పరిశ్రమ అభివృద్ధికి విశేష కృషి చేశారు.
పోలో క్రీడ పట్ల అమితమైన ఆసక్తి వ్యాపార రంగం పట్ల అంకితభావంతోపాటు, సంజయ్ కపూర్‌కు పోలో క్రీడపై ప్రత్యేకమైన ప్రేమ ఉండేది. దేశీయంగా గానీ, అంతర్జాతీయ పోలో టోర్నమెంట్లలో గానీ ఆయన చురుకుగా పాల్గొనేవారు. ఆరియస్ పేరుతో తనకంటూ ఒక పోలో జట్టును కూడా నడిపారు. పోలో వర్గాల్లో ఆయన పేరు ఎంతో గౌరవప్రదమైనది. క్రీడాపట్ల ఆయన చూపిన నిబద్ధత, పట్టుదల స్ఫూర్తిదాయకం. మృతి ముందు సోషల్ మీడియా ద్వారా వ్యక్తమైన సానుభూతి ఇక, సంజయ్ కపూర్ తన మరణానికి కొన్ని గంటల ముందు అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర ఎయిర్ ఇండియా విమాన ప్రమాద బాధితులకు సోషల్ మీడియా ద్వారా సంతాపం తెలిపారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద వార్త తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన తన పోస్టులో రాసుకొచ్చారు. ఆయన చివరి సందేశం ఇదే కావడం పలువురిని తీవ్రంగా కలిచివేసింది. వ్యక్తిగత జీవితంలో ఎత్తు పల్లాలు సంజయ్ కపూర్ గతంలో బాలీవుడ్ నటి కరిష్మా కపూర్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కరిష్మాతో విడిపోయిన తర్వాత ఆయన మోడల్, వ్యాపారవేత్త అయిన ప్రియా సచ్‌దేవ్‌ను వివాహం చేసుకున్నారు. ఆయన ఆకస్మిక మరణం పట్ల పారిశ్రామిక, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, నివాళులు అర్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రముఖుల నివాళులు సంజయ్ ఆకస్మిక మరణంపై పలువురు పారిశ్రామికవేత్తలు, సినీ ప్రముఖులు, క్రీడాకారులు సోషల్ మీడియా వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన సేవలను స్మరించుకుంటున్నారు. అతని దూరదృష్టి, శ్రమ, సరళ జీవనశైలి ఎన్నటికీ మర్చిపోలేం," అని పలువురు వ్యాఖ్యానించారు.

# వాయిదా పడ్డ కన్నప్ప నార్త్ ప్రీరిలీజ్ ఈవెంట్




అహ్మదాబాద్‌లో జరిగిన దురదృష్టకర విమాన ప్రమాదం నేపథ్యంలో, మంచు విష్ణు కథానాయకుడిగా, నిర్మాతగా తెరకెక్కిన ప్రతిష్టాత్మక చిత్రం కన్నప్ప విడుదల కార్యక్రమాలలో మార్పులు చోటు చేసుకున్నాయి. వాస్తవానికి, ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న కన్నప్ప ప్రమోషన్లలో భాగంగా, రేపు (జూన్ 14) మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో భారీ ప్రచార కార్యక్రమం జరగాల్సి ఉంది. అయితే, నిన్న అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళిగా, ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు మంచు విష్ణు స్వయంగా తన ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల మంచు విష్ణు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నప్ప ప్రమోషన్ల వాయిదా – మానవత్వానికి ప్రాధాన్యత మంచు విష్ణు తీసుకున్న ఈ నిర్ణయం మానవత్వానికి, బాధితుల పట్ల ఆయనకున్న గౌరవానికి నిదర్శనం. ఒకవైపు సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండగా, ప్రమోషన్ల పీక్స్ లో ఉండాల్సిన సమయంలో, ఒక విషాదకర ఘటనకు సానుభూతిగా తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవడం అభినందనీయం అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారిని తలచుకుంటే గుండె తరుక్కుపోతోంది. ఈ తీవ్రమైన విషాద సమయంలో, కన్నప్ప ట్రైలర్ విడుదలను ఒక రోజు వాయిదా వేస్తున్నాం, రేపటి ఇండోర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను రద్దు చేస్తున్నాం. ఈ ఊహించలేని కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రార్థనలు ఉంటాయి" అని విష్ణు మంచు తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ద్వారా ప్రమాద బాధితుల పట్ల తన ప్రగాఢమైన సానుభూతిని, దుఃఖాన్ని తెలియజేశారు. కన్నప్ప ట్రైలర్ విడుదలను కూడా ఒక రోజు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. విమాన ప్రమాద విషాదం – దేశవ్యాప్త సంతాపం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం దేశవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకుంది. ఈ ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం జరిగింది. ఈ సంఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, సినీ పరిశ్రమ కూడా బాధితుల పట్ల తమ సానుభూతిని వ్యక్తం చేస్తోంది. మంచు విష్ణు తీసుకున్న ఈ నిర్ణయం, కేవలం ఒక సినిమా ఈవెంట్ వాయిదా మాత్రమే కాదు, ఒక సామాజిక బాధ్యతను, మానవతా దృక్పథాన్ని చాటి చెప్పే చర్య. ఇలాంటి సమయాల్లో ప్రజలందరూ ఒకరికొకరు అండగా నిలబడాల్సిన ఆవశ్యకతను ఈ సంఘటన గుర్తు చేసింది. కన్నప్ప – అంచనాలు, ప్రత్యేకతలు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భావిస్తున్న కన్నప్ప సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. పురాణ గాథ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పలువురు స్టార్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన కొన్ని స్టిల్స్, వీడియోలు సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందుతున్న ఈ చిత్రం మంచు విష్ణు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలవాలని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం ప్రచార కార్యక్రమాలు తాత్కాలికంగా వాయిదా పడినప్పటికీ, కన్నప్ప టీమ్ త్వరలోనే కొత్త తేదీలను ప్రకటించి, ప్రమోషన్లను తిరిగి ప్రారంభిస్తుందని ఆశిద్దాం. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొంది, ఘన విజయం సాధించాలని కోరుకుందాం.

# దయ్యాలుగా మారే భార్యలు శుభం ఓటీటీలోకి

శుభం – నవ్వులు పంచిన హారర్‌కామెడీ రైడ్! టాలీవుడ్ సూపర్‌స్టార్, అందాల తార సమంత తన కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించారు. తొలిసారి నిర్మాతగా మారి శుభం చిత్రాన్ని నిర్మించారు. మే నెల రెండో వారంలో థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి విజయాన్ని సాధించింది. సినిమాబండి ఫేమ్ ప్రవీణ్ కండరేగుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి , గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రీయ కొంతం, శ్రావణి లక్ష్మి, శాలిని కొండెపూడి వంటి నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. థియేటర్లలో మంచి స్పందన పొందిన ఈ చిత్రం, ప్రస్తుతం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. జూన్ 13, శుక్రవారం నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో ఈ సినిమాను చూడలేనివారు, లేదా కుటుంబంతో కలిసి ఇంటి వద్దే చూడాలనుకునేవారు ఈ వారాంతంలో శుభం సినిమాను చూడవచ్చు. ఈ సినిమా హారర్‌కామెడీ జానర్‌లో కొత్తదనాన్ని కోరుకునే ప్రేక్షకులకు మంచి ఎంపిక. శుభం కథాంశం: ఓ వింత సమస్యకు పరిష్కారం శుభం సినిమా కథాంశం చాలా ఆసక్తికరంగా, విభిన్నంగా ఉంటుంది. భీమునిపట్నంలో కేబుల్ టీవీ ఆపరేటర్ కమ్ ఓనర్ అయిన శ్రీనివాస్ (హర్షిత్ రెడ్డి), అదే ఊరిలో బ్యాంక్‌లో పనిచేసే శ్రీవల్లి (శ్రియ కొంతం)ని ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. వారి శోభనం రోజు రాత్రి శ్రీవల్లి టీవీలో సీరియల్ చూస్తూ వింతగా ప్రవర్తించడం మొదలుపెడుతుంది. ఈ వింత ప్రవర్తన ఒక్క రోజుతో ఆగకుండా ప్రతి రోజు రాత్రి పునరావృతమవుతుంది. తన భార్యలో వచ్చిన ఈ మార్పును చూసి ఆందోళన చెందిన శ్రీనివాస్, తన మిత్రులతో ఈ విషయాన్ని చర్చిస్తాడు. అప్పుడు వారికి తెలిసిన నిజం వారిని మరింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. భీమునిపట్నంలోని ఆడవాళ్ళందరూ రాత్రి తొమ్మిది కాగానే జన్మజన్మల బంధం అనే టీవీ సీరియల్‌కు బానిసలవుతారు. ఆ సీరియల్‌ను చూస్తూ దెయ్యాలు ఆవహించినట్లుగా వింతగా ప్రవర్తిస్తారు. సీరియల్ చూసే సమయంలో వారి భర్తలు అడ్డుకునే ప్రయత్నం చేస్తే, వారిపై దాడులకు దిగి భయభ్రాంతులకు గురిచేస్తుంటారు. అయితే, సీరియల్ పూర్తయిన తర్వాత ఏమీ జరగనట్లుగా సాధారణ స్థితికి వస్తారు. ఈ సమస్య తమ పరువుకు భంగం కలిగిస్తుందని భావించిన మగవాళ్ళు, ఈ విషయాన్ని బయటపెట్టకుండా లోలోపల మదనపడుతుంటారు.




# మొబైల్ వినియోగదారులకి టెలికాం శాఖ గుడ్ న్యూస్

ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరికి తన అవసరాలను బట్టి మొబైల్ సేవల ప్యాకేజీని సవరించుకునే అవసరం ఏర్పడుతోంది. ఈ దృష్టితోనే కేంద్ర టెలికాం శాఖ వినియోగదారుల సౌకర్యార్థం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ప్లాన్ మార్పులో కీలక మార్పులు ఒక వినియోగదారుడు తన మొబైల్ సర్వీస్‌ను ప్రీపెయిడ్ నుంచి పోస్ట్‌పెయిడ్‌కు (లేదా పోస్ట్ పెయిడ్ నుంచి ప్రీపెయిడ్ కు) మార్చుకున్న తర్వాత, మళ్లీ మరోసారి ప్లాన్ మార్చుకోవాలంటే కనీసం 90 రోజుల పాటు వేచి ఉండాల్సి వచ్చేది. ఈ వ్యవధిని కూలింగ్ ఆఫ్ పీరియడ్‌గా పరిగణించేవారు. అయితే, జూన్ 10న టెలికాం శాఖ జారీ చేసిన నూతన మార్గదర్శకాల ప్రకారం, ఈ నిరీక్షణ కాలాన్ని 30 రోజులకు కుదించారు. అంటే, ఒకసారి ప్లాన్ మార్చుకున్న తర్వాత, కేవలం 30 రోజుల వ్యవధిలోనే మరోసారి తమకు అనుకూలమైన ప్లాన్‌కు మారేందుకు అవకాశం కల్పించారు. ఓటీపీ ఆధారిత కేవైసీ – మరింత సులభతరం ఈ మార్పులు చేయాలనుకునే వినియోగదారులకు ఓటీపీ ఆధారిత కేవైసీ ప్రక్రియను ప్రవేశపెట్టారు. ఈ కొత్త సదుపాయాన్ని పొందాలనుకునే వినియోగదారులు తమ సమీపంలోని టెలికాం సర్వీస్ ప్రొవైడర్ల యొక్క కస్టమర్ సర్వీస్ కేంద్రాలను లేదా అధీకృత ఔట్‌లెట్‌లను సంప్రదించాల్సి ఉంటుంది. అక్కడ ఓటీపీ ఆధారిత కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా ఈ మార్పును చేసుకోవచ్చు. ఈ సౌకర్యం ఎవరికీ వర్తిస్తుంది? ఈ వెసులుబాటు కేవలం మొదటిసారి తమ ప్లాన్ మార్చుకునే వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది. ఒక వినియోగదారుడు ఈ వెసులుబాటును ఒకసారి ఉపయోగించుకున్న తర్వాత, భవిష్యత్తులో మళ్లీ ప్లాన్ మార్చుకోవాలనుకుంటే, అప్పుడు పాత పద్ధతిలోనే 90 రోజుల నిరీక్షణ కాలాన్ని పాటించాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ కొత్త నిబంధన వల్ల వినియోగదారుల సమయం ఆదా అవ్వడంతో పాటు, వారి అవసరాలకు అనుగుణంగా త్వరితగతిన సర్వీసులను మార్చుకునేందుకు వీలు కలుగుతుంది.




# నటాంజ్ అణుశుద్ధికరణ కేంద్రంపై ఇజ్రాయిల్ అటాక్

ఇరాన్‌లోని నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రంపై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. అయితే అక్కడ రేడియేషన్ లెవల్స్ పెరగలేదని అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ పేర్కొన్నది. అణ్వాయుధాలను తయారు చేస్తున్న ఇరాన్ ఆగడాలను ఆపాలన్న ఉద్దేశంతో ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. అయితే ఇరాన్‌లో ఉన్న పలు అణు కేంద్రాలపై దాడి చేశారు. దాంట్లో నటాంజ్ అణు శుద్ధీకరణ కేంద్రం పై కూడా ఇజ్రాయిల్ అటాక్ చేసింది. ఆ కేంద్రంపై పలుమార్లు తీవ్రంగా దాడి చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. నటాంజ్‌లో అణు శుద్ధీకరణ జరుగుతున్నది. ఇక్కడ అండర్‌గ్రౌండ్‌లో న్యూక్లియర్ సైట్ ఉన్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. ఇరాన్‌లోని ఫోర్డోలో కూడా మరో అండర్‌గ్రౌండ్ న్యూక్లియర్ సైట్ ఉంది. నటాంజ్ కేంద్రం నుంచి భారీ స్థాయిలో నల్లటి పొగ వస్తున్న విజువల్స్ రిలీజ్ అయ్యాయి. అయితే ఏ మేరకు డ్యామేజ్ జరిగిందన్న దానిపై క్లారిటీ లేదు. పలువురు మృతి ఇరాన్‌పై జరిగిన దాడుల్లో పలువురు మృతిచెందినట్లు తెలుస్తోంది. దేశ రాజధాని టెహ్రాన్ కేంద్రంగా కూడా బాంబుల వర్షం కురిసింది. కేవలం ఇరాన్ అణ్వాయుధ ప్రోగ్రామ్ లక్ష్యంగా ఇజ్రాయిల్ మిలిటరీ దాడులకు దిగింది. ఇరాన్ వద్ద 15 అణు బాంబులకు కావాల్సినంత శుద్ధి చేసిన యురేనియం ఉన్నట్లు ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నది. అయితే ప్రపంచ దేశాలను టార్గెట్ చేసే ఉద్దేశంతో ఇరాన్ త్వరితగతిన అణ్వాయుధాలను రూపొందిస్తున్నదని, బాలిస్టిక్ క్షిపణులను తయారు చేస్తున్నదని ఇజ్రాయిల్ ఆరోపిస్తోంది. ఇలాంటి సందర్భంలో ఇరాన్‌పై దాడి చేయడం తప్ప మరో అవకాశం లేదని ఇజ్రాయిల్ స్పష్టం చేస్తున్నది. అణ్వాయు సమీకరణపై దృష్టి పెట్టిన ఇరాన్.. సంపూర్ణ దశకు చేరువైనట్లు ఇంటెలిజెన్స్ ద్వారా తెలిసినట్లు ఇజ్రాయిల్ చెప్పింది.

# తల్లికి అనారోగ్యం తో హుటాహుటిన..ఇంగ్లాండ్ నుండి తిరిగొచ్చిన గంభీర్

టీమిండియా క్రికెట్ కోచ్ గౌతం గంభీర్ ఇంగ్లండ్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత జట్టుతో పాటు ఉండాల్సిన గంభీర్, కుటుంబ అత్యవసర పరిస్థితి కారణంగా ఇంగ్లాండ్ పర్యటనను మధ్యలోనే వదిలి స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు ఈ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, గౌతమ్ గంభీర్ తల్లి గుండెపోటుకు గురయ్యారు. ప్రస్తుతం ఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో ఐసియులో చికిత్స పొందుతున్నారు. ఈ కారణంగానే గంభీర్ తన తల్లి వద్ద ఉండటానికి వెంటనే భారత్‌కు తిరిగి రావాల్సి వచ్చింది. మార్గదర్శకత్వం జూన్ 20న ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు భారత జట్టు సన్నాహాల్లో భాగంగా గంభీర్ గత వారం ఇంగ్లాండ్‌కు వెళ్లారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో, యువ ఆటగాళ్లతో కూడిన జట్టుకు గంభీర్ మార్గదర్శకత్వం ఎంతో కీలకం. శుభమన్ గిల్ కెప్టెన్సీలో రానున్న ఈ సిరీస్ కొత్త శకానికి నాంది పలకనుంది. గంభీర్ తిరిగి ఇంగ్లాండ్‌కు తిరిగి వచ్చి సిరీస్‌కు అందుబాటులోకి వస్తారని భావిస్తున్నారు. ఈ కఠిన సమయంలో ఆయన తల్లి త్వరగా కోలుకోవాలని, గంభీర్ కుటుంబానికి ధైర్యం చేకూరాలని ఆశిస్తున్నాం. ఈ సంఘటన జట్టుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. అయితే, గంభీర్ లేకపోయినా, జట్టు తమ సన్నాహాలను కొనసాగిస్తోంది. ఈ రోజు బెకన్ హామ్‌లో నాలుగు రోజుల ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్‌లో భారత్ ఆడనుంది.

